క్లుప్తంగా

ఆర్టీసీ బస్సులను నడపాలని ఎంపీకి వినతి

సింహాద్రిపురం : గతంలో సింహాద్రిపురం మీదుగా తిరిగే ఆర్టీసీ బస్సులను మళ్లీ పునరుద్ధరించాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ మండల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అరవిందనాథరెడ్డిలు వినతిపత్రం అందించారు. మంగళవారం వారు తెలుపుతూ గతంలో ప్రొద్దుటూరు నుంచి సింహాద్రిపురం మీదుగా బత్తలపల్లె, ధర్మవరం, బెంగుళూరుకు బస్సు సర్వీసు ఉండేదని, అలాగే ధర్మవరం నుంచి బత్తలపల్లె, పార్నపల్లె, సింహాద్రిపురం, లావనూరు, కొండాపురం, ముద్దనూరు, ప్రొద్దుటూరు, మైదుకూరు మీదుగా విజయవాడకు మరొక బస్సు సర్వీసు ఉండేదన్నారు. ఆ సర్వీసులను మళ్లీ పునరుద్ధరించాలని ఎంపీకి వినతిపత్రం అందించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే బస్సులు నడిపేటట్లు చూస్తామన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ఎర్రగుంట్ల : స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో రాజగోపాల్ అనే వ్యక్తివద్ద నుంచి ఎనిమిది మద్యం ఫుల్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఖాజీపేట మండలం భూమాయ్యపల్లి గ్రామానికి చెందిన రాజగోపాల్ హైదరాబాదు నుంచి రైలులో ఎర్రగుంట్లలో దిగి పోతుండుగా అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా అతని వద్ద నుంచి ఎనిమిది ఫుల్ బాటిళ్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

సకాలంలో పన్నులు చెల్లించేలా చూడాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

పులివెందుల టౌన్ : ప్రజలు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు సకాలంలో చెల్లించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వంద శాతం పన్నులు వసూలు చేయడానికి సిబ్బంది శ్రమించాలన్నారు. ప్రజలు అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న ప్రముఖులు

జమ్మలమడుగు రూరల్ : యువ రచయిత పుట్టా ఓబులేసు వ్రాసిన సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకం ప్రస్తు సమకాలిన సాంకేతిక ప్రగతికి ప్రతిబింబంగా ఉందని పాలిటెక్నిక్ కళాశాల ప్రొఫెసర్ కె.అంకయ్యకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాలలో రోటరీక్లబ్ అధ్యక్షుడు కుందా భాస్కర్ ఆధ్వర్యంలో ఆయన వ్రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీతోనే సమాజ సుస్థిర అభివృద్ధి సాధించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి రోటరీక్లబ్ కార్యదర్శి పార్థసారథి, డాక్టర్ ఎం.ఎల్.నారాయణరెడ్డి, కరస్పాడెంట్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గండి అంజన్న సన్నిధిలో చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న రాజప్రకాష్ దంపతులు

చక్రాయపేట : గండి క్షేత్రంలో వెలసిన వీరాంజనేయస్వామి సన్నిధిలో మంగళవారం కడప నగరం రూకవారిపల్లెకు చెందిన రాజప్రకాష్, భవాని దంపతులు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించి అనంతరం 200 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజప్రకాష్ దంపతులను సత్కరించి నట్లు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్‌లు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉత్సాహం

వైవీయూ: క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉత్సాహం కలుగుతుందని వైవీయూ క్రీడా బోర్డు కార్యదర్శి డా. కె. రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైవీయూలోని వేమన క్రీడా ప్రాంగణంలో మార్చి 9న విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ఆచార్య పి. పద్మ, ఆచార్య చంద్రమతీశంకర్, ఆచార్య వి. సునీత, ఆచార్య జి. పార్వతి, సరిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదే



హాజరైన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో సచివాలయ క న్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ కార్యక్రమం ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడారు. కన్వీనర్లు, గృహ సారథులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు, మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. మళ్లీ అధికారం మనదేనని ధీ మా వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ తర్వాత «మా నమ్మకం నీవే జగనన్న» అనే క్యాంపెయిన్‌ను పార్టీ లాంచ్ చేస్తుందన్నారు. ఈ క్యాంపెయిన్‌ను ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత కన్వీనర్లు, గృహ సారథు లు, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు, మండల నాయ కులపైన ఉందన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఎ ల్లో మీడియాను అడ్డుపెట్టుకుని నిత్యం దుష్ప్రచా రాలు చేస్తోందన్నారు. ఆ దుష్ప్రచారాలను మనమంతా కలిసికట్టుగా తిప్పికొట్టాలన్నారు. ఒక అబద్ధాన్ని ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని వందసార్లు చెప్పి నిజం చేయాలనే సిద్ధాంతంతో టీడీపీ ఉందన్నారు. మన ప్రియతమ నాయకులు తాను నమ్మిన సిద్ధాంతం ఇచ్చిన మాట నిలబెట్టుకుని ధైర్యంగా ప్రజల వ ద్దకు వెళ్లాలనే సిద్ధాంతం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని మన జగనన్న అమలు చేయ డం జరిగిందన్నారు. దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టి న పథకాలు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ఆయన మరణానంతరం వచ్చిన ప్ర భుత్వాలు నీరుగార్చాయన్నారు. మన జగనన్న ము ఖ్యమంత్రి అయిన తర్వాత తిరిగి ఆ పథకాలను పు నరుద్ధరించడమే కాకుండా అమ్మఒడి, వసతి దీవెన, రైతు భరోసా, చేయూత, ఆసరా, నాడు-నేడు లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గండికోట ప్రాజెక్టులో గతంలో 5 నుంచి 6 టీఎంసీల నీరు మాత్రమే ఉండేదన్నారు. మన జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక 27 టీఎంసీల నీరు నిల్వ చేసుకున్నామన్నారు. అలాగే చిత్రావతిలో గతంలో 2 నుంచి 3 టీఎంసీల నీరు మాత్రమే ఉండేదని.. ప్రస్తుతం 10 టీఎంసీల నీటిని నిల్వ చేసుకుంటున్నామన్నారు. గండికోట నుంచి చిత్రావతికి నీరు తీసుకరావడానికి మహానేత వైఎస్సార్ హయాంలో రూ.1200 కోట్ల వ్యయం ఖర్చు చేయడం జరిగిందన్నారు. అలాగే గండికోట నుంచి పైడిపాలెం ప్రాజెక్టుకు నీరు తెచ్చేందుకు ఆయన హయాంలో రూ.700 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఆ మహానేత వై ఎస్సార్ హయాంలోనే చేసిన పనులవల్లే నేడు మ నం పుష్కలంగా నీరు నిల్వ చేసుకుంటున్నామన్నా రు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులరేటర్ కెపాసిటీ 10వేల నుంచి 44వేల క్యూసెక్కులకు పెంచడం జరిగిందన్నారు. ఆ రోజు ఆయన చేసిన మేలువల్ల నేడు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయన్నారు. దివంగత వైఎస్సార్, ముఖ్యమంత్రి జగనన్న ప్రజలకు చేసిన మంచి పనులు కన్వీనర్లు, గృహ సారథులు ప్రజలకు తెలియజేయాలన్నారు.

వైభవంగా గ్రామోత్సవం

జమ్మలమడుగు రూరల్ : మండల పరిధిలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన చెన్నకేశవస్వామి గ్రామోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీబీ హెచ్‌ఎల్‌సీ చైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటం ప్రదర్శించారు. నేడు బుధవారం చెన్నకేశవస్వామి విగ్రహ ప్రతిష్టను ఉదయం 7.30 గంటలకు కమలానంద భారతీస్వామి చేతుల మీదుగా జరుగనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. నేడు బండలాగుడు పోటీలను నిర్వహించనున్నారు.

విద్యుత్ మోటార్లు చోరీ

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన రైతు రామకృష్ణయ్య పొలంలో విద్యుత్ మోటార్లు, విద్యుత్ కేబుల్ వైర్లు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకపోయారు. మంగళవారం ఉదయం రైతు రామకృష్ణయ్య పొలం వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ మోటార్లు, కేబుల్ వైర్లు చోరీకి గురయ్యాయని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఇటీవల ఇళ్ల ముందర ఉన్న విద్యుత్ మోటార్లను కూడా అపహరించుకపోయారన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి



మాట్లాడుతున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పులివెందులలో గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం స్థానిక పాడా కార్యాలయంలో ఆయన ఆర్‌డబ్ల్యూఎస్, వాటర్‌గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించి పనులు ఎంతవరకు వచ్చాయని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన నీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం వాటర్ గ్రిడ్ పథకం ద్వారా పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పైపులైన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి వాటర్ గ్రిడ్ పథకం ద్వారా నీటిని అందించాలన్నారు.

రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలి

సింహాద్రిపురం : అర్హత కలిగిన రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శివమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బలపనూరు, కసనూరు, సింహాద్రిపురంలలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేసి రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసీ త్వరలో ముగియనుందని.. మిగిలిన రైతులు త్వరగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ఆర్‌బీకేని పరిశీలిస్తున్న ఏఓ శివశంకర్‌రెడ్డి

ఘనంగా టైలర్స్ దినోత్సవం

పులివెందుల రూరల్ : పట్టణంలోని స్థానిక పులివెందుల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పట్టణంలోని టైలర్స్ అందరూ కేక్ కట్ చేసి టైలర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదుల్లా మాట్లాడుతూ విలియమ్స్ హౌ కుట్టుమిషన్‌ను కనిపెట్టి ఎంతోమందికి టైలరింగ్ జీవనాధారం చూపించిన వ్యక్తి అన్నారు. టైలర్స్ వృత్తికి చేదోడు వాదోడుగా నిలిచిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి టైలర్స్ అందరూ అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర, ప్రధాన కార్యదర్శి శివశంకర్, ట్రెజరర్ చాంద్ బాషా, కార్యవర్గ సభ్యులు బాబు, పెద్దయ్య, హుస్సేన్, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేడుల్లో టైలర్స్ అసోసియేషన్ నాయకులు

అక్రమ లే అవుట్ల తొలగింపు

చింతకొమ్మదిన్నె : మండలంలోని చెర్లోపల్లెలో అక్రమ లే అవుట్లను తహసీల్దార్ గంగయ్య మంగళవారం తొలగించారు. ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారో వాటిని గుర్తించి తన సిబ్బందితో తొలగించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో మాత్రమే నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలం అక్రమించి ఇళ్లను నిర్మిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నకిలీ పత్రాలు పొంది స్థలాలను అక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



చెర్లోపల్లెలో అక్రమ కట్టడాలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

విద్యార్థులు పరిశోధనలపట్ల ఆసక్తి పెంచుకోవాలి



వేంపల్లె : సర్ సి.వి.రామన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ యోగాంజనేయులు



లింగాల : సైన్స్ నమూనాను పరిశీలిస్తున్న ఎంఈఓ నారాయణరెడ్డి, తదితరులు



సీకేదిన్నె : విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిషన్‌లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

పులివెందుల టౌన్ : విద్యార్థినులు పరిశోధనపట్ల ఆసక్తి పెంచుకొని దేశ భవిష్యత్‌కు నాంది పలకాలని రిటైర్డ్ జియాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ ఎల్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 20వ శతాబ్దపు గొప్ప భౌతిక శాస్త్రవేత్తలలో ఒకరైన భారత రత్న సీవీ రామన్ నోబెల్ బహుమతి అందుకొని మొదటి ఆసియా వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. ప్రజలు రోజు వారి జీవితంలో ఉపయోగించే సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సైన్స్‌డే పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, ప్రొఫెసర్ డాక్టర్ బాలనారాయణ, అధ్యాపకులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : ప్రపంచ మానవాళి మనుగడకు సైన్స్ ఎంతో అవసరమని వైఎస్‌ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు తెలిపారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల సైన్స్ విభాగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన మాట్లాడారు. మానవ పురోగాభివృద్ధికి సైన్స్ ఉపయోగపడుతుందన్నారు. మానవుడు తన నిత్య జీవితంతో ఎదుర్కొనే ప్రతి సమస్యకు సైన్స్ ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. ఫిజిక్స్ అధ్యాపకుడు ఓబుళరెడ్డి మాట్లాడుతూ జాతీయ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను చక్కగా వివరించారు. మానవుడు ఎదుర్కొనే వాతావరణ కాలుష్యం, ఆహార కొరత, ఇంధన వనరుల వినియోగం, మానవాళి స్థిరీకరణ తదితర విషయాలలో సైన్స్ చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులు వివిధ ప్రాజెక్టుల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ సైన్స్‌పట్ల చూపిన ప్రతిభను గుర్తించి నోబుల్ బహుమతిని ప్రకటించిన రోజును గుర్తు చేసుకుంటూ.. ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల : మండల పరిధిలోని గుణకణపల్లె ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంఈఓ నారాయణరెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ నాగిరెడ్డి, సీఆర్పీ జయచంద్రారెడ్డిలు పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసి నమూనాలు బాగున్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన అవిష్కరణల వైపు పరిశోధనలు చేయాలని వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసచారి తెలిపారు. మంగళవారం మండలంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన గొప్ప వ్యక్తి సర్ సీవీ రామన్ అన్నారు. వాతావరణ మార్పులు, ఇంధనం, ఆహార భద్రత, రీ సైక్లింగ్, ఇ-వ్యర్థాలు, వన్య ప్రాణుల సంరక్షణ వంటి శాస్త్ర సాంకేతిక అంశాలపై పరిశోధనను సాగించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుధాకర్‌రెడ్డి, కళాశాల హెచ్‌ఓడీకేఎస్ శశికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : విద్యార్థులు నూతన సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని పాయసంపల్లె కందుల మంగమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ అన్నారు. మంగళవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సైన్సు విద్యకు విశేషమైన ప్రాధాన్యం ఏర్పడనుందని తెలిపారు. చీకటి నుంచి వెలుగును ప్రసరింపజేయటానికి శాస్త్రజ్ఞులు బాటలు వేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు రంగోలి ద్వారా సైన్సు చిత్రాలను గీసి వివిధ రకాల మోడల్స్ చార్టులను ప్రదర్శించారు. పోటీలలో మంచి ప్రతిభ కనసరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మానవ మనుగడ సైన్స్‌తో ముడిపడి ఉంది

వేంపల్లె : మానవ మనుగడ సైన్స్‌తో ముడిపడి ఉందని.. ఆధునిక సాంకేతిక యుగంలో ప్రతి విద్యార్థి సేవాభావం, సత్ప్రవర్తన కలిగి ఉండాలని శాసన సభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం, వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, కందుల విద్యాసంస్థల అధినేత కందుల చంద్ర ఓబుళరెడ్డి, ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సరోజిని, ఎంఈఓ బండి వీరారెడ్డి, గండి దేవస్థాన ఈఓ ముకుందారెడ్డిలు హాజరై సర్ సి.వి. రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసం, మనోధైర్యంతో ముందంజలో నిలవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్

ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి

చెన్నూరు : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎంవీ రామచంద్రారెడ్డిల విజయానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చెన్నూరులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఎమ్మెల్సీ ఓటరు లిస్టులో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి వారిని కలిసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరాలన్నారు. మార్చి 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఓటరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కమలాపురం నియోజకవర్గంలో దాదాపు 7181 ఓట్లు ఉన్నాయని, అలాగే చెన్నూరు మండలంలో 1100కు పైగా పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, మండలంలో అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జీఎన్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర కాలుష్య మండలి సభ్యులు పాకా సురేష్, పార్టీ నేతలు ఆర్‌వీఎస్‌ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసరాజు నిరంజన్‌రెడ్డితోపాటు నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : పశ్చిమ రాయలసీమ వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం పట్టణంలోని గుంతబజారు, జెండామానువీధి, అమ్మవారిశాలవీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి పట్టభద్రులను ఓట్లను అభ్యర్థించారు. తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డికి వేసి అఖండ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు పుష్పావతి, ఖాదర్‌బాషా, వైఎస్సార్ సీపీ మాజీ కౌన్సిలర్ హేమలత, బలిజ సంఘ నాయకులు గూడూరు గురుప్రసాద్, షరాబు సంఘ నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కొండాపురం: వెన్నపూస రవీంద్రనాథ్‌రెడ్డిని గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతరాజారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని బి.కొట్టాలపల్లె, బి.కొత్తపల్లె, కొనవారిపల్లె, బురుజుపల్లె, నేదరపే ట, రేగడిపల్లె గ్రామాలల్లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కోడూరు శివారెడ్డి, హరినారాయణరెడ్డి, ఒంటెద్దు రఘునాథరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, సత్య, అశోక్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

తొండూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని శాప్ రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని ఇనగలూరు, తుమ్మలపల్లె, తేలూరు గ్రామాలలో వారు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి అభ్యర్థించారు. ఎంపీటీసీలు శివశంకర్‌రెడ్డి, విజయ్‌శంకర్, సర్పంచ్‌లు ఆదర్శ ఓబుళరెడ్డి, విజయగోపాల్, గంగయ్య, రామసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి షఫి, వైఎస్సార్ సీపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రజినికాంత్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, రామాంజులరెడ్డి, మధురెడ్డి, ముకుందారెడ్డి, చంద్రశే ఖరరెడ్డి, లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



పులివెందులలో ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

చక్రాయపేట : ఎమ్మెల్సీ వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మండల పార్టీ నేతలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణ, ఏపీ ఆగ్రోస్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి సోదరుడు వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గఫూర్ తదితరులు గంగారపు వాండ్లపల్లె, ఎర్రగుడి, కుప్పం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

వేముల : వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం బయపురెడ్డిలు పట్టభద్రులను అభ్యర్థించారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దజూటూరు, సిద్ధంరెడ్డిపల్లె, ఎద్దులయేనే గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, నారాయణస్వామి, రవీంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లె : వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రీచైతన్య, ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలు, ఫిరమిడ్‌నగర్, రెడ్డినగర్, సాయినగర్ తదితర ప్రాంతాలలో వారు పట్టభద్రుల ఎమెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నా యకులు రవిశంకర్‌గౌడ్, వెంకటేష్, భారతి, రాజ్‌కుమార్, కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, బాబాషరీఫ్, హబీబుల్లా, ఆంజనేయులు, గణేష్, సునీల్, రమేష్, బాబు, ప్రసాద్, నసీం బాషా, రెడ్డయ్య, ఆర్‌ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, ప్రేమసాగర్‌రెడ్డి, రాజా, జయరాములు, సమీర్, శ్రావణ్, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం : ఎమ్మెల్సీ అభ్యర్థులైన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దచెప్పలిలో వారు గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులను కలసి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పెద్దచెప్పలి చిన్ని, ఓ.రవీంద్రారెడ్డి, మర్రి సుబ్బన్న, జయచంద్ర, చంద్రపాల్, చంటి, దాసరి సురేష్‌లు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : వైఎస్సార్‌సీపీ తరుపున పోటీ చేయుచున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వి.రామచంద్రారెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యర్రగుంట్ల ప్రైవేటు స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ప్రచారం చేపట్టారు. మంగళవారం తిప్పలూరు గ్రామంలోని శ్రీసాయిచరణ్ హైస్కూల్‌లో టీచర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ ఉ పాధ్యాయ శాసన మండలి అభ్యర్థి వి.రామచంద్రారెడ్డిని, అ లాగే పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వె న్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల ప్రైవేటు స్కూల్ కరస్పాడెంట్‌లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జేవీవీ ఉత్సవాలు

కడప కల్చరల్ : జాతీయ సైన్స్‌డే, జేవీవీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లాశాఖ మంగళవారం కడప నగరంలో పలు కార్యక్రమాలు చేపట్టింది. స్థానిక రవీంద్రనగర్‌లోని విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులతో ఉత్సాహభరితంగా పలు ప్రయోగాలను చేయించింది. సీనియర్ నాయకులు, సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా పాఠశాల వద్ద జేవీవీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన సంస్థ ఆవిర్భావం, ఆశయాలు, కార్యక్రమాల అమలు తదితర అంశాలను వివరించారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడారు. అనంతరం పాఠశాల సమీపంలోని యూఎస్ ఫంక్షన్ హాలులో జేవీవీ జిల్లా అధ్యక్షులు బాల బయన్న ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ పీడీ ప్రభాకర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి నారాయణ, మెజిషియన్ బాల బయన్న తదితరులు పాల్గొన్నారు.